# గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

## వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 24-11-2020**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-11-24 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2020-11-25 | 2020-11-26 | 2020-11-27 | 2020-11-28 | 2020-11-29 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 14.0 | 69.0 | 35.0 | 11.0 | 4.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 29.3 | 26.9 | 26.9 | 28.1 | 29.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.0 | 19.3 | 17.7 | 18.1 | 19.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 94 | 93 | 93 | 96 | 96 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 74 | 92 | 91 | 82 | 80 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 24.3 | 47.9 | 40.7 | 21.0 | 11.3 |
| గాలి దిశ (డిగ్రీ) | 62 | 71 | 112 | 77 | 56 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 8 | 8 | 8 | 6 | 7 |

### వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి ఈదురు గాలులు మరియు ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 26-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 17-20 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

### సాధారణ సలహా:

నివార్ తుఫాన్ తమిళనాడు, పుదుచ్చేరిల మధ్య తీవ్ర తుఫానుగా మారి తీరం దాటే అవకాశం ఉన్నందున చిత్తూరు జిల్లా పై దీని ప్రభావం వుండే అవకాశం ఉన్నది. రైతులు అప్రమత్తంగా ఉండాలి.

### ఎస్.ఎం.ఎస్. సలహా:

తుఫాను ప్రభావంతో మోస్తరు నుంచి భారి వర్షసూచన ఉన్నందున పొలాల్లో నిలిచే అధిక నీటిని త్వరగా వెలుపలికి పంపేలా చూడాలి.

### పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వర్ష సూచన ఉన్నందున అధిక వర్షాలు కురిసే ప్రాంతాలలో వేరుశనగ విత్తినచో అధిక తేమ వలన మొలక కుళ్ళు ఆశించే అవకాశం వుంది. కనుక వేరుశనగ విత్తేందుకు డిసెంబర్ మొదటి పక్షం వరకు అవకాశం ఉన్నందున రైతులు తొందరపడకుండా నేలలో పంట విత్తుటకు తగినంత తేమ ఉన్నప్పుడే విత్తుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • వర్ష సూచన ఉన్నందున నారుమడులు పోసుకొన్న రైతులు మురుగు నీరు బయటకు పోవుటకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. • పక్వ దశలో వుండి వరి కోతలు చేపట్టవలసిన రైతులు అవకాశాన్ని బట్టి వర్షానంతరం కోతలు చేపట్టడం లేక కోత చేపట్టి కుప్పలు వేసిన పంటను ఒక దగ్గర వేసి ప్లాస్టిక్ శీట్లతో కప్పి భద్రపరచుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుతం వర్ష సూచన ఉన్నందున ఉన్న మినుము మరియు పెసర వేసిన రైతులు, పొలంలో నీరు నిలిచినట్లైతే నిలువ ఉన్న నీటిని బయటకు పంపివేసి, ఒక లీటరు నీటికి శిలీంద్ర నాశనులైన మాంకోజెబ్ 2.5 గ్రా/లీ. నీటికి కలిపి వర్షం లేని రోజున పిచికారీ చేయాలి. |

## పశువులు ప్రత్యేక సలహా:

| పశువులు | పశువులు ప్రత్యేక సలహా |
|---|---|
| కౌ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పశువులను, జీవాలను అధిక వర్షాలు, ఉరుములు మెరుపులతో కూడిన వాతావరణంలో పచ్చిక బయళ్ళకు పంపకుండా షెడ్ల లోపలే కట్టి ఉంచుకోవాలి. |

## ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా:

| ఇతరులు (మట్టి/ భూమి తయారీ) | ఇతరులు (మట్టి/భూమి తయారీ) ప్రత్యేక సలహా |
|---|---|
| సాధారణ సలహా | నివార్ తుఫాను ప్రభావాము అవకాశం ఉన్నందున రైతులు వ్యవసాయంలో క్రింది చర్యలు చేపట్టి పశువులు, జీవాలను ఉరుములు, మెరుపులతో కూడిన అధిక వర్షాలకు గురి కాకుండా జాగ్రతవహించాలి. • ప్రస్తుతం వేరుశనగ, పెసర, మినుము, ఆకు కూరలు వంటి పంటలు విత్తే రైతులు 2-3 రోజులు ఆగి ఆ తరువాత సరిపడు తేమలో విత్తుకోవాలి. • నారు మడులలో, ఇప్పుడే నాట్లు వేసిన మరియు ప్రధాన పొలాలలో అధిక వర్షం కురిసి నీరు నిల్వ వుండే పక్షంలో వెంటనే ఆ నీటిని పొలం నుండి వెలుపలికి పంపాలి. • ఆలస్యంగా కోత కోసి కళ్లాలలో వున్న వేరుశనగ, మొక్కజొన్న, పసుపు మరియు అపరాల వంటి పంటలను భద్రపరచుకోవాలి. • పక్వ దశకు వచ్చిన కూరగాయలను అరటి గెలలను కోసి భద్రపరచుకోవాలి. • తుఫాను ప్రభావం కొంత వరకు వుండే ప్రాంతాలలో అధిక వేగంతో వీచే గాలులకు పడిపోకుండా టమోట, వంగ వంటి కూరగాయ పంటలు మరియు చెరకు, అరటి వంటి పంటలకు ఊతమిచ్చి కాపాడుకోవాలి. • పశువులు, గొర్రెలు, మేకలు మొదలగు జీవాలను బయటకు వదలకుండా షెడ్ల లోపలే కట్టి ఉంచుకోవాలి. • అధిక వర్షాలకు పొలాలలో నిలిచిన నీటిని వీలయినంత త్వరగా వెలుపలకి పంపాలి. • ఒకటి, రెండు రోజులు పురుగు / తెగుళ్ల మందుల పిచికారీ, ఎరువులు వేయడం వంటివి ఆపాలి. • నేరుగా విత్తే వరి, డ్రమ్ సీడర్ లో వరి విత్తుట వంటి పనులు రెండు మూడు రోజులు ఆగి ఆ తరువాత చేపట్టాలి. • అధిక తేమలో పంటలు విత్తడం చేపట్టినట్లయితే మొలక కుళ్ళు వంటి తెగుళ్ళు ఆశించవచ్చును. |